తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 94 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 10-11-2024 వెల: 5/రూ -


## తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ దుష్ప్రచారం

### ముంబైలో విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

'గ్యారంటీల'పై ప్రధాని సహా ఆ పార్టీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపాటు

మహారాష్ట్ర ప్రజలకు నిజాలు చెప్పేందుకే తాను వచ్చినట్లు వెల్లడి



ముంబై: ప్రధాని మోదీతోపాటు మహారాష్ట్రలో ని బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేపడుతున్న రేవంత్.. ఇందులో భాగంగా శనివారం ముంబైలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంతోపాటు మహారాష్ట్రలో ఉన్న బీజేపీ కూటమి

2లో




## తప్పుచేసిన వారికి శిక్ష తప్పదు

### అనుచిత పోస్టులను తీవ్రంగా పరిగణిస్తాం

### ఆడబిడ్డలను కించపరిస్తే కఠిన చర్యలు: చంద్రబాబు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఓవైపు తాము అహర్నిశలూ కృషి చేస్తుంటే.. కొంతమంది సోషల్ మీడియాలో ఇష్టానుసారం చెలరేగిపోతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుచితంగా పెట్టే పోస్టులను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఆడబిడ్డల జోలికి వచ్చి వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- వైసీపీకి చెందిన మహిళలపై పోస్టులు పెట్టినా ఊరుకోం
- రౌడీల రాజకీయ ముసుగులు తొలగిస్తాం.. ఎవరైనా చట్టానికి లోబడే ఉండాలి
- పోలీసులు లాలూచీ పడినా, తప్పు చేసినా అదే వారి ఉద్యోగానికి ఆఖరి రోజు
- శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి
- వాటికి విఘాతం కలిగిస్తే ఉపేక్షించం.. శ్రీశైలంలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

నంద్యాల: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఓవైపు తాము అహర్నిశలూ కృషి చేస్తుంటే.. కొంతమంది సోషల్ మీడియాలో ఇష్టానుసారం చెలరేగిపోతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుచితంగా పెట్టే పోస్టులను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఆడబిడ్డల జోలికి వచ్చి వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

2లో

## బీజేపీ విధానాలతో ప్రజలకు చావులే

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మండిపాటు



జంషెడ్‌పూర్/ధన్‌బాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు ప్రజల ప్రాణాలను బలిగొంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అనేవి రైతులు, కార్మికులు, పేదలను చంపేస్తున్న ఆయుధాలు అని ధ్వజమెత్తారు. విద్వేషాన్ని విశ్వసించే బీజేపీ%–%ఆర్‌ఎస్‌ఎస్,

2లో



## రాష్ట్రాలను ఏటీఎం చేసుకున్నారు

- వనరులను దోపిడీ చేస్తున్నారు..
- మహారాష్ట్రను ఏటీఎం కానివ్వం
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన ప్రధాని
- మహారాష్ట్రలో మోదీ సుడిగాలి పర్యటన



## ఫాస్ట్ ట్రాక్ వీసాలకు కెనడా మంగళం

### పెరగనున్న స్టడీ వీసా కష్టాలు

న్యూఢిల్లీ: ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్ నిజ్జర్ హత్యోదంతం తిరిగి తిరిగి చివరకు భారతీయ విద్యార్థులకు స్టడీ వీసా కష్టాలను తెచ్చిపెట్టింది. కెనడా%–%భారత్ దౌత్యసంబంధాలు

2లో

## భారీగా నామినేటెడ్ పోస్టులు

- రెండో విడతలో మొత్తం 59
- కులాలు, అభివృద్ధి కార్పొరేషన్లు భర్తీ
- జనసేనకు 10, బీజేపీకి 3
- నైతిక విలువల సలహాదారుగా చాగంటి
- పట్టాభి, తేజస్విని, మంజులా రెడ్డికి చాన్స్
- సుజయ్‌కృష్ణ, షరీఫ్, కిడారి శ్రావణ్‌కూ
- కావలి గ్రీష్మ, ఉండవల్లి శ్రీదేవికి పదవులు
- టీడీపీ కేడర్‌లో హర్షాతిరేకాలు
- పార్టీకి అండగా ఉన్నవారికి అందలం
- త్యాగాలు చేసినవారికి ప్రతిఫలం





అమరావతి: టీడీపీకి వెన్నుదన్నుగా ఉంటూ కష్టపడి పనిచేసిన వారిని, ఇన్‌చార్జిలుగా ఉంటూ సీట్లు త్యాగం చేసిన వారిని నామినేటెడ్ పదవులు వరించాయి. అలాగే మిత్రపక్షాలు జనసేన, బీజేపీకి సముచిత ప్రాధాన్యం దక్కింది.

2లో

## కౌశిక్‌రెడ్డిపై సర్కారు దాడి

- ఆందోళనను అడ్డుకున్న పోలీసులు
- చర్మం వడిపెడుతూ.. పిడిగుద్దులు
- సొమ్మసిల్లి పడిపోయిన ఎమ్మెల్యే
- నా హత్యకు రేవంత్ కుట్ర: కౌశిక్‌రెడ్డి
- ముక్కు మూసి బూటుకాళ్లతో తన్నిండ్రు
- దాడిలో గాయపడ్డ బాధితుల ఆవేదన
- దాడిని ఖండించిన బీఆర్‌ఎస్ నేతలు



కరీంనగర్, హుజూరాబాద్: దళితుల కోసం ధర్నాకు దిగిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి

2లో



## ఆరు గ్యారంటీలు.. రేవంత్‌కు బండి సంజయ్ సవాల్

కరీంనగర్: మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలేనంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?

2లో

# తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై మోదీ సహా బీజేపీ నేతలు అబద్ధాలు చెప్పడం మానుకోనంత వరకు తాము నిజాలు చెబుతూనే ఉంటామన్నారు. అందుకే తాను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలు విషయంపై నిజాలు చెప్పేందుకు వచ్చినట్లు రేవంత్ చెప్పారు. దేశంలోకెల్లా మహారాష్ట్రలోనే అత్యధికంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని మరిచిపోవడం వల్లే మహారాష్ట్రలో రైతులు అత్యధికంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన 25 రోజుల్లోనే 22.22 లక్షల మంది రైతులకు రూ. 17,869 కోట్ల రుణమాఫీ, 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 50 లక్షల మంది పేదలకు ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు రేవంత్ వివరించారు. మహారాష్ట్రకు రావల్సిన 17 మెగా ప్రాజెక్టులు ప్రధాని మోదీ గుజరాత్‌కు తరలించుకొని పోయారని రేవంత్ ఆరోపించారు. దేశ చరిత్రలోనే మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉందని.. అంబేద్కర్ సహా దేశ ప్రగతిని మార్చిన ఎందరో మహానుభావులకు మహారాష్ట్ర జన్మించిందని గుర్తుచేశారు. ప్రజలను మోసగించిన బీజేపీ కూటమిని ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం ముంబై ముంబాదేవి నియోజకవర్గంలో తెలంగాణవాసులు ఎక్కువగా ఉండే కమాటిపురాలో రోడ్ షో నిర్వహించారు. మహావికాస్ అఘాడీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ముంబాదేవిలో మూడుసార్లు గెలిచి మరోసారి పోటీ చేస్తున్న కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అమీన్ పటేల్‌ను గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణవాసులకు అండగా ఉంటామన్నారు.

## రాష్ట్రాలను ఏటీఎం చేసుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

నాగ్‌పూర్/నాందేడ్, నవంబరు9: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేశారు. నాగ్‌పూర్ సమీపంలోని అకోలా, నాందేడ్ సహా పలు నియోజకవర్గాల్లో బీజేపీ నేతృత్వంలోని 'మహాయుతి' కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలను ఆ పార్టీ నేతలు, ముఖ్యంగా రాజకుటుంబం ఏటీఎంలుగా భావిస్తోందని, రాష్ట్రాల ఆర్థిక మూలాలను దోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. తాము అంబేద్కర్ వారసులమని చెప్పుకొనే కాంగ్రెస్.. రాజ్యాంగ నిర్మాత కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. అకోలా నియోజకవర్గంలో ప్రధాని మాట్లాడుతూ.. "ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందో ఆ రాష్ట్రం ఆ రాజ కుటుంబానికి ఏటీఎం. కానీ, మహారాష్ట్రను మాత్రం వారికి ఏటీఎం కానివ్వబోం" అన్నారు. "అంబేద్కర్ పంచతీర్థాలను మీరెప్పుడైనా సందర్శించి ఉంటే నిరూపించండి" అని కాంగ్రెస్ నేతలకు ప్రధాని సవాల్ విసిరారు. అంబేద్కర్ జన్మస్థలం మౌ, లండన్‌లోని ఆయన నివాసం, నాగ్‌పూర్‌లోని దీక్షా భూమి, ఢిల్లీలోని అంబేద్కర్ మహాపరినిర్వాణ స్థల్, ముంబైలోని చైత్యభూమిలను అంబేద్కర్ పంచతీర్థాలుగా అభివర్ణించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణా ప్రజలు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ కుట్రను భగ్నం చేశారని, మహారాష్ట్ర ప్రజలు కూడా ఐక్యంగా ఉండి కాంగ్రెస్ కుట్రలను ఛేదించాలని ప్రధాని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ కులాల మధ్య చిచ్చుపెడుతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ కూటమి అవినీతి, కుంభకోణాలకు పరాకాష్ఠ. ఆ కూటమి నేతలు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు" అని నిప్పులుచెరిగారు. నాందేడ్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, దళితులు, ఆదివాసీలు ఐక్యంగా ఉండడంతో కాంగ్రెస్ పునాదులు కదిలిపోతున్నాయన్నారు. "కాంగ్రెస్‌నేతలు ఇటీవల 'రెడ్ బుక్' చూపుతున్నారు. దీనికి 'భారత రాజ్యాంగం' అని పేరు పెట్టారు. కానీ, లోపలన్నీ ఖాళీ పేజీలే. ఆ పార్టీ నేతల దురదృష్ట, దౌర్భాగ్యకర రాజకీయాలతో దేశం దిగ్భ్రాంతికి గురవుతోంది" అని మోదీ అన్నారు.

## బీజేపీ విధానాలతో ప్రజలకు చావులే

(మొదటి పేజీ తరువాయి)

ప్రేమను నమ్మే 'ఇండియా'కూటమి మధ్య యుద్ధం జరుగుతోందని చెప్పారు. హింసకు, ఐక్యమత్యాన్ని మధ్య యుద్ధం కొనసాగుతోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విధానాలతో దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతోందని ఆరోపించారు. శనివారం జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ విభజన రాజకీయాలు చేస్తున్నాయని, కులం, మతం, భాష ఆధారంగా సమాజాన్ని విడగొట్టాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుండగా, తాము పరిరక్షించేందుకు పోరాడుతున్నామని తెలిపారు. కొందరు బడా పెట్టుబడిదారులకు ప్రధాని మోదీ నిధులు అందజేస్తున్నారని, వారు ఆ సొమ్మును విదేశాల్లో పెట్టుబడులుగా పెడుతున్నారని ఆరోపించారు. జంషెడ్‌పూర్‌లో ప్రసంగిస్తుండగా మధ్యలో 'అజాన్'వినిపించడంతో రాహుల్ గాంధీ రెండు నిమిషాలపాటు విరామం ఇవ్వడం గమనార్హం.

## ఫాస్ట్ ట్రాక్ వీసాలకు కెనడా మంగళం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత క్షీణదశకు చేరుకుంటున్న వేళ కెనడా ప్రభుత్వం భారతీయ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కల్గించే నిర్ణయాన్ని అమలుచేసింది. విద్యార్థి వీసాలను వేగంగా పరిశీలించి పరిష్కరించే ఫాస్ట్ ట్రాక్ వీసా విధానం స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్(ఎస్‌డీఎస్)ను నిలిపేస్తున్నట్లు కెనడా శుక్రవారం ప్రకటించింది. తమ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది. దీంతో కెనడాలో చదువుకోవాలనుకునే భారతీయ విద్యార్థులకు వీసా జారీ ప్రక్రియ పెద్ద ప్రహసనంగా మారనుంది. ఇన్నాళ్లూ భారత్, చైనా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, వియత్నాంసహా 13 దేశాల విద్యార్థులకే ఎస్‌డీఎస్ కింద ప్రాధాన్యత దక్కేది. ఈ దేశాల విద్యార్థులకు స్టడీ పర్మిట్లు చాలా వేగంగా వచ్చేవి. తాజా నిర్ణయంతో ఈ 13 దేశాల విద్యార్థులు సాధారణ స్టడీ పర్మిట్ విధానంలోని దరఖాస్తుచేసుకోవాల్సి ఉంటుంది. తాజా నిర్ణయాన్ని కెనడా సమర్థించుకుంది.

# భారీగా నామినేటెడ్ పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం కూటమి ప్రభుత్వం రెండో విడతలో మొత్తం 59 సామాజిక వర్గాల సంక్షేమ కార్పొరేషన్లు, అభివృద్ధి సంస్థలకు చైర్మన్లను నియమించింది. టీడీపీ మిత్రపక్షాలు జనసేనకు 10, బీజేపీకి 3 నామినేటెడ్ పదవులు దక్కాయి. రాజకీయాలకు అతీతంగా ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే సలహాదారు పదవిలో కేబినెట్ ర్యాంక్‌తో నియమించారు. గత టీడీపీ ప్రభుత్వంలో కూడా ఆయనకు సాంస్కృతిక సలహాదారుడి పదవి ఇచ్చినా సున్నితంగా తిరస్కరించారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫకు ముస్లిం మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా కేబినెట్ ర్యాంక్‌తో నియమించారు. 3 రాజధానుల బిల్లును ఆమోదించాలంటూ గత ప్రభు త్వం ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా, మంత్రులు వ్యక్తిగత దూషణలకు దిగినా విధి నిర్వహణలో ఆయన నిక్కచ్చిగా వ్యవహరించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి బీసీలు, వివిధ సామాజిక వర్గాలు, సీనియర్లు, యువతకు ఈ జాబితాలో స్థానం దక్కింది. బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఉన్న వీరంకి గురుమూర్తిని ఏపీ గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పదవిలో నియమించారు. టీడీపీ నాయకురాలు మంజులారెడ్డికి శిల్పారామం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సాంస్కృతిక సొసైటీ చైర్‌పర్సన్ పదవి దక్కింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల పోలింగ్ బూత్‌కు ఏజెంట్‌గా వెళ్తున్న మంజులారెడ్డిని పిన్నెల్లి ముఠా దారికాచి కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేసి నా ఆమె తలకు కట్టు కట్టుకుని మరీ పార్టీ కోసం పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు భౌతికదాడులను ఎదుర్కొని పార్టీకి పనిచేసిన కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఐటీ ఉద్యోగులను ఏకం చేసి పోరాడిన పొడపాటి తేజస్వినికి నామినేటెడ్ పదవులు దక్కాయి. పార్టీ అధినేత వాహనశ్రేణికి పైలట్‌గా స్కూటర్‌పై వేల కిలోమీటర్లు ప్రయాణించిన దివ్యాంగుడు గోనుగుంట్ల కోటేశ్వరరావుకు నామినేటెడ్ పదవి లభించింది.

**ఇన్‌చార్జిలకు పట్టం**

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉంటూ పొత్తులో భాగంగా సీటును జనసేనకు త్యాగం చేసిన గండి బాబ్జిని ఏపీ కో-ఆపరేటివ్ నూనెగింజల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించారు. గుడివాడ ఇన్‌చార్జిగా ఉంటూ సీటు త్యాగం చేసిన రావి వెంకటేశ్వరరావుకు గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారు.

# కౌశిక్‌రెడ్డిపై సర్కారు దాడి

(మొదటి పేజీ తరువాయి)

కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడికి దిగారు. లాఠీలు పట్టుకోకుండా చర్మం వడిపెడుతూ, పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. దళితులే ముందుండి పోలీసు వాహనంలో హుజూరాబాద్ ఏరియా దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం కరీంనగర్ అపోలో రీచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండో విడత దళితబంధు కోసం రోడ్డెక్కిన దళితులపైనా, వారికి మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేపైనా పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు తాడుతో లాగుతూ కింద పడేస్తూ కాళ్లతో తన్నడం, చేతులు పట్టి కింద పడేలా విసిరేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ సంద్భంగా ఒక మహిళ సహా నలుగురు గాయపడ్డారు. దాదాపు రెండు గంటలపాటు హుజూరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పోలీసులతో తనను హత్య చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. పోలీసుల దాడిలో గాయపడిన దళితులను మాజీ మంత్రి గంగుల కమలాకర్ పరామర్శించారు. రెండో విడుత దళితబంధు కోసం హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులు పది నెలలుగా ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లి అనేక విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వంలో కదలిక లేకపోవడంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహాయాన్ని కోరారు. దళితులకు అండగా ఉంటానని చెప్పిన కౌశిక్‌రెడ్డి.. దళితబంధు రెండో విడుత దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి విన్నవిస్తానని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చేందుకు శనివారం మూడు వేలకుపైగా దళితులు హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళితుల విజ్ఞప్తి మేరకు స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు ఎమ్మెల్యే బయలుదేరగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన ఎమ్మెల్యే దళితులతో కలిసి అక్కడే ధర్నాకు దిగారు. పోలీసులు అడ్డుకుని ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా దళితులు తీవ్రంగా ప్రతిఘటించారు. పోలీసులు, దళితుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చుట్టూ పెద్ద సంఖ్యలో మోహరించిన పోలీసులు అదుపులోకి



తీసుకునే క్రమంలో అమానుషంగా ప్రవర్తించారు. ఒక ఎమ్మెల్యే అని చూడకుండా చర్మం వడిపెడుతూ.. చేతులు పైకి లేపి పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దుతూ పోలీసు వాహనం వైపు లాక్కెళ్లారు. పోలీసుల చర్యను ఎమ్మెల్యే ప్రతిఘటించడంతో ఆయన చేతులు వడి పెట్టి దౌర్జన్యంగా ప్రవర్తించారు. పక్కటెముకలపై పిడిగుద్దుల గుద్దడంతో ఎమ్మెల్యేకు ఊపిరాడని పరిస్థితి ఏర్పడింది. గమనించిన దళితులు పోలీసులను అడ్డుకోగా, వారిపైనా దౌర్జన్యానికి దిగారు. దళితులను చెదరగొట్టిన పోలీసులు ఎమ్మెల్యేను నేరుగా స్థానిక ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడికి చేరుకున్న దళితులు చిరిగిపోయిన ఆయన చొక్కాను విప్పి సపర్యలు చేశారు. అనంతరం వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అంతలో అక్కడికి చేరుకున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను దగ్గరుండి కరీంనగర్‌లోని అపోలో రీచ్ దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం వైద్యుల సూచనల వీణవంకలోని ఎమ్మెల్యే స్వగృహానికి తరలించారు. ఆయన వెంట మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఉన్నారు.

# తప్పుచేసిన వారికి శిక్ష తప్పదు



శనివారం శ్రీశైలం పర్యటనకు వచ్చిన ఆయన పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ దేనికీ భయపడదన్నారు. తీవ్రవాదులతోనే పోరాడామని.. ముఠానాయకులను పూర్తిగా కట్టడి చేశామని.. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని నియంత్రించామని తెలిపారు. ప్రస్తుతం రౌడీలు రాజకీయ ముసుగులు వేసుకున్నారని.. వారి ముసుగులను తొలగిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రౌడీలను రౌడీలుగా, నేరస్థులను నేరస్థులుగానే చూస్తామని.. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు. 'ఎవరైనా సరే చట్టానికి లోబడే పనిచేయాలి. ఒకరిద్దరు పోలీసులు లాలూచీ పడినా, తప్పు చేసినా అదే వారి ఉద్యోగానికి ఆఖరి రోజు అవుతుంది. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి.

రాష్ట్రం ప్రశాంతంగా ఉంటేనే పర్యాటకాన్ని ప్రచారం చేయగలం. దీనివల్ల అభివృద్ధి జరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి ఆదాయం పెరుగుతుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించం. రాష్ట్రంలో అలజడులు సృష్టించేవారు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెట్టే వారికి.. వారి కుటుంబ సభ్యులపైన గౌరవం లేకపోవచ్చేమో, వారి తల్లి, చెల్లెలిపైన గౌరవం లేకపోవచ్చేమో.. కానీ మా ప్రభుత్వానికి గౌరవం ఉంది' అని పరోక్షంగా మాజీ సీఎం జగన్‌కు చురకలంటించారు. మనుషులు మనుషుల్లాగానే ఉండాలని, మృగాళ్లలా ప్రవర్తిస్తే వారి పట్ల ఎలా ప్రవర్తించాలో అలానే ప్రవర్తిస్తామన్నారు. 'ఇది ప్రజాస్వామ్యం. రాతియుగం కాదు. అభివృద్ధి కోసం ఆనాడు సాంకేతికత తీసుకొచ్చాను.. ఇలా సోషల్ మీడియాలో విచ్చలవిడిగా ప్రవర్తించేందుకు కాదు. తప్పుడు చిరునామాతో తప్పుడు సమాచారం పెట్టే ఆలోచన ఉంటే మానుకోండి. సోషల్ మీడియా పోస్టుల వల్ల తన బిడ్డలు బోరున ఏడ్చారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇలాంటి వాటిని ప్రభుత్వం భరించాలా' అని ప్రశ్నించారు. గతంలో ఎన్నికల సమయంలో బాబాయిని చంపి గుండెపోటని అబద్ధమాడారని, తర్వాత గుండెపోటు కాదని, గొడ్డలి పోటని సాయంత్రానికి తెలిస్తే.. జగన్ పత్రిక 'నారాసుర రక్తచరిత్ర' అని వేసిందని దుయ్యబట్టారు. 'అనాడే అబద్ధాలాడిన వారిని లోపల వేయిస్తే ఏమై ఉండేది? కానీ మంచితనంతో నేనా పని చేయలేదు.

## ఆరు గ్యారంటీలు.. రేవంత్‌కు బండి సంజయ్ సవాల్

. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా?" అంటూ విమర్శలు గుప్పించారు. %కరీంనగర్‌లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా?. సభ్య సమాజానికి ఏం సంకేతాలు పంపుతున్నట్లు?. తక్షణమే విద్యా కమిషన్‌ను రద్దు చేయాలి. ప్రజాస్వామ్యవాదులారా.. కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడో మర్చిపోయారు?. జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్‌కే పరిమితమైనోడిని లీడర్‌గా గుర్తిస్తారా?" అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.



## మాజీ సీఎం కెసిఆర్‌పై అనుచిత విమర్శలు తగవు

### సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఒక సీఎం ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ నేతల మాదిరిగా బూతులు మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయమంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీల అమలుపై నిలదీయకుండా, కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా బీజేపీ కాపాడుతున్నదని విమర్శించారు. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500 బోనస్ కోసం బీజేపీ నేతలు, 8 మంది ఎంపీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.





# రక్తదానం మనిషికి పునర్జన్మనిస్తుంది

## సూర్యాపేట డిఎస్పి రవి...

**సూర్యాపేట నవంబర్ 9( డైలీ రిపోర్ట్):** రక్తం దానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోసి పునర్జన్మ ఇచ్చిన వారవుతారనీ సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. శనివారం ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తం అందక ప్రతి రోజూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని యువకులు రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గట్టిగల్లులో మద్యపాననిషేధం ప్రారంభించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. రాజకీయాలకతీతంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మద్యపాన నిషేధం బాటలో పరిసర గ్రామాలు నడుస్తున్నాయి అన్నారు. ఆత్మకూరు మండలం అంటేనే న్యాయ పోరాటంలో చైతన్యవంతమైనదని అన్యాయం ఎక్కడ జరిగిన న్యాయ పోరాటం చేయడంలో ఆత్మకూరు గ్రామాల ప్రజలు ముందుంటారని అన్నారు. మద్యనిషేధ కారణంగా గ్రామంలో ప్రజల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా సంతోషంగా కనిపిస్తున్నారని వారి ఆనందాన్ని చూస్తే మధ్య నిషేధం పక్కగా అమలవుతుందని తెలుస్తుందన్నారు. యువకులు ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ఐకమత్యాన్ని చాటాలన్నారు. సంస్థాపక గ్రామంగా ఉన్న గట్టికల్ ను రాబోయే ఎన్నికలలో శాంతి యుత గ్రామంగాచేస్తామన్నారు. మద్యపానం దిశగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న యువకులను సందర్భంగా అభినందించారు. అనంతరం గ్రామ యువజన సంఘాల యువకులు రక్తదానాన్ని చేశారు. గ్రామ మద్యపాణ శాఖ కమిటీ యువజనన సంఘాలు డి.ఎస్.పి రవి చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నాయకులు బైరు వెంకన్నగౌడ్ ,స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత భూపతి రాములును, సొంత ఖర్చులతోగ్రామ%శీ%లో ని రోడ్లను మరమ్మతు చేసిన సంధ్యాల నాగార్జునను డిఎస్పి రవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ బాధ్యులు దండా వెంకటరెడ్డి దొంతగాని కరుణాకర్ గౌడ్ గంపల కృపాకర్ గూగుల్ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామాజిక సర్వేతో అట్టడుగు వర్గాల అభివృద్ధి...

### సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకున్న

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, నవంబర్ 9( డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ, వార్డు నెం 32 లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ లో నమోదు చేశారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని తన నివాసంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేసుకున్నారు. విద్యానగర్ లో మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం, ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివారించారు. ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర సమాచారాన్ని సేకరించడానికి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి మేలైన అవకాశం అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందని అన్నారు . ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు . సర్వే ద్వారా ప్రభుత్వం సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడమే కాకుండా వారికి సరైన మద్దతు, అవకాశాలు అందించడం కూడా సాధ్యమవుతుందని వివరించారు.



## పండుగలా 'పామేన భీమ్ భరత్' జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిని చాటిన కేఎన్ఆర్ టీం**

**ఆసుపత్రుల్లో, పాఠశాలలో పండ్లు,గుడ్లు పంపిణి**

**సకల దేవుళ్ల ఆశీస్సులతో భీమ్ భరత్ నిండు నూరేండ్లు వర్ధిల్లాలని వేడుకోలు**

**మొయినాబాద్ నవంబర్ 09:(డైలీ రిపోర్ట్):** కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ పామేన భీమ్ భరత్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పండుగలా జరిగాయి. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో భీమ్ భరత్ నివాసం కోలాహలంగా మారింది. శుక్రవారం రాత్రి,ఉదయం నుండే శు భాకాంక్షలు చాటెందుకు ప్రజలు పుదీనా దండలతో బారులు తీరగా..కేక్ ను కట్ చేసిన అనంతరం అభిమానులు బాణా సంచా కాల్చారు. భీమ్ భరత్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. భీమ్ భరత్..జన్మదినం వేళ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. అయితే చేవెళ్ళ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొట్టం నర్సింహా రెడ్డి (కేఎన్ఆర్)టీం మాత్రం వినుత్నంగా ఉదయం నుండే మొయినాబాద్,చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రుల్లో,కేతిరెడ్డిపల్లి ప్రాధమికొన్నత పాఠశాలలో దాదాపు 300 పై చిలుకు వారికి పండ్లు,గుడ్లు పంపిణి చేసి స్ఫూర్తిని చాటి ఆదర్శంగా నిలిచారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 09 (డైలీ రిపోర్ట్):** శనివారం సంగారెడ్డి పట్టణంలోని 22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం సంగారెడ్డి మండలం , కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు . ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ , ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు . జిల్లావ్యాప్తంగా 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు , రిజర్వ్డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు . వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ , ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా , ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు . ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు . ఉదయం ఏడు గంటలకే ఈ సర్వే మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు .



ఈ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్ , ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**సంగారెడ్డి బ్యూరో నవంబర్ 09(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని రిషి హై స్కూల్ లో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 350 మంది పైగా పాల్గొన స్టూడెంట్స్ మరియు టీచర్లు నాన్ టీచింగ్ వివిధ స్కూల్ సిబ్బందికి రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది.. రోగులకు అవసరమైన ట్రీట్మెంట్ అధిస్తాము... ఈ కార్యక్రమంలో డాక్టర్స్ డా హరిత , మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి , టీచర్స్ జాకిరా ,లక్ష్మి , స్వాతి హాస్పిటల్ సిబ్బంది కార్తిక్ దాస్ , సిమెమోల్ , శిరీష , ధర్మ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ భరత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రెండవ వార్డ్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్




**శంకర్‌పల్లి: నవంబర్ 09: (డైలీ రిపోర్ట్):** చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో శనివారం ఘనంగా జరిగాయి. శంకర్‌పల్లి మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్.. భీమ్ భరత్ నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ మాట్లాడుతూ భీమ్ భరత్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. రాజకీయరంగంలో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కౌన్సిలర్ కోరుకున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మరకత ఆంజనేయ ఆలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి: నవంబర్ 09: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లోని సింగాపురం పదవ వార్డులో గల మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు స్వామివారి దీవెనలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీ కోరుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా ఉన్నారు.




# ప్రైవేట్ ఆస్పత్రుల్లో పైసల దందా..!

## రోగాలను నిలువు దోపిడీ చేస్తున్న హాస్పిటల్

## ఆర్ఎంపీలు పీఎంపీలు మెడికల్ ఏజెంట్లకు కమిషన్లు

## బిల్లులలో 20 నుంచి 30 శాతం వరకు అందజేత

## అరవ వైద్యులతో దోపిడీ చేస్తున్న మెడికల్ మాఫియా

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రుల వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా విరజిల్లుతుంది. ఒకరిద్దరూ కలిసి ఆసుపత్రులను ఏర్పాటు చేసి.. వచ్చిన రోగాలను నిలువు దోపిడీ చేస్తూ కాసుల పంట పండించుకుంటున్నారు డాక్టర్లు.. ఈ దందాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అడ్డుకట్ట వెయ్యలేకపోవడం విచారకరం.ఆదిలాబాద్ జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్ డబ్బులు సంపాదించి పెట్టె క్యాష్ కౌంటర్లుగా మారాయి.. ఒకప్పుడు రోగాలకు సేవలు అందించాలని లక్ష్యంతో ఆస్పత్రిని స్థాపించేవారు కానీ ప్రస్తుతం అరవు వైద్యుడు నియమించుకుని ఆస్తులు సంపాదించాలని లక్ష్యంతో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్ఎంపీలు. పీఎంపీలు. అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్లు ఏరా చూపి రోగాలను ఆస్పత్రి చీర వేసుకో అంది కాడికి దండుకుంటున్నారు.



**భయ్యాన్ని క్యాష్ చూసుకోవడమే...**

చిన్న జ్వరం వచ్చిన హిస్టరీ తిన రక్త మూత పరీక్షలు చేయిస్తూ లేని రోగమాండగడుతూ వైద్యం చేసే స్థాయికి కొందరు డాక్టర్ దిగజారి పోయారు. ఈ దవాఖానాల్లో రోగి బాధను భయాన్ని క్యాష్ ప్రణాళిక బద్ధంగా సాగుతుంది. కొత్తగా ఏర్పాటు అయిన ఆసుపత్రి నుంచి అంతో ఇంతో పేరు ఉన్న హాస్పిటల్లో వరకు గ్రామాలు పట్టణాలలో ప్రాక్టీస్ చేస్తున్న వారిపైనే ఆధారపడి ఈ వ్యాపారం సాగిస్తున్నాయి. పేషెంట్లను తీసుకొస్తున్న వారికి రోగం చెల్లించి ఫీజుల నుంచి సుమారు 20 నుంచి 30% నుంచి కమిషన్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు మరో అడుగు ముందుకేసి ఒక ఇద్దరు ఆర్ఎంపీలు పీఎంపీలు అరవ వైద్యులతో పేద రోగాల నుంచి పెద్ద దోపిడినే చేస్తున్నారు గ్రామాల నుంచి రోగిని తీసుకొస్తే చాలు నీకు ఇంత నాకింత అనే ధరణిలో వైద్యం వ్యాపారం జోరుగా సాగిస్తుంది. టెర్మినాలజీ గురించి తెలియని పలువురు ఆర్ఎంపీలు పీఎంపీలు డాక్టర్ల పేరుతో చలామణి అవుతున్నారు. ఇంటికి వచ్చి మందులు ఇచ్చే మెడికల్ ప్రాక్టీషనర్లకు కమిషన్లు, గిఫ్టులు, వాటాలు, స్టార్ హెూటల్లో విందులు, ఇలా చెప్పుకుంటూ పోతే కొందరు ఆర్ఎంపీలు పీఎంపీలు అనుభవిస్తున్న రాజ భోగమంతా ఇంకా కాదు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బోథ్, ఇచ్చోడ, మండల లో పాటు ఆర్ఎంపీలు పీఎంపీలు 30 నుంచి 50% వరకు హాస్పిటల్లో స్థాయిని బట్టి కమిషన్ ఇచ్చి మరి రోగాలను ఆసుపత్రులకు రప్పించుకుంటున్నారు. ఇలాంటి కమిషన్లుఆశపడుతున్న ఆర్ఎంపీలు రోగాలను భయపెట్టి మరి వారు చెప్పిన ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారు అవసరం లేకపోయినా రోగాల్ని ప్రవేట్ కార్పోరేట్ హాస్పత్రిలకు పంపించి అడ్డగోలు ఆపరేషన్ చేస్తున్నారు చిన్నప్పటి జబ్బులకు కూడా రకాల పరీక్షలు చేయించి తమవటా తీసుకుంటున్నారు.

**పుట్టగొడుగుల వెలుస్తున్న ఆస్పత్రులు...**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రైవేటు అస్పత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇచ్చోడలో గల్లికొక హాస్పిటల్ ఏర్పాటుచేసిన ఆర్.ఎం.పి పి.ఎం.పి మెడికల్ రిపల ద్వారా ఏర్పాటు చేసిన విషయం బహిరంగ రహస్యం ఆరుగుకు తెచ్చిన వైద్యులకు టార్గెట్లు ఇస్తూ అవసరం లేకున్నా పరీక్షలు చేయించడం. బ్రాండెడ్ మందుల పేరట జనరిక్ మందులను అధిక రేట్లకు అంటగడుతూ వినిపిస్తూ ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో రోగాల బారిన పడిన వారి ఇంటింటికి వెళ్లి చికిత్సలు అందించడం సరైన వైద్యం అందించకుండా రోజుల తరబడి మంచన పడేలా చేస్తూ వారిని వారు నెలకొల్పిన ఆసుపత్రులకు పంపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రోగి ఆసుపత్రికి వెళ్ళగానే వైద్యులు,స్కానింగ్, ఎక్రేలు, రక్త, మూత్ర పరీక్షలు అంటూ అవసరం లేకున్నా చేయిస్తూ కమిషన్ల రూపంలో దోపిడీ పర్వానికి తెరలేవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పట్టించకపోవడం వల్లి ఒకరిని చూసి మరొకరు అనుమతులు లేకున్నా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తుంది



# మోకిలా తండా లో నూతన అపోలో డైగ్నోస్టిక్స్ ప్రారంభం

**శంకర్పల్లి:నవంబర్ 09:(డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి మండల పరిధిలోని మోకిల తండా సమీపంలో తాజాగా ఆధునిక డైగ్నోస్టిక్ సేవలను అందించేందుకు నిఖిల్ కోపాల్కర్ అపోలో డైగ్నోస్టిక్స్ ఏర్పాటు చేశారు.శుక్రవారం అపోలో డైగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్యామ్ సుందర్ అగర్వాల్ మరియు ఏఎంసీ డైరెక్టర్, చైర్మన్ రాజు నాయక్ హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ సుందర్ అగర్వాల్ మాట్లాడుతూ, “ఆధునిక వైద్య సాంకేతికతలను మన ప్రాంతంలో అందుబాటులోకి తీసుకురావడం ఎంతో కీలకమైన విషయం. ఇలాంటి డైగ్నోస్టిక్ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అత్యాధునిక ఆరోగ్య సేవలను అందించడానికి ఎంతో సహాయపడతాయి అని చెప్పారు.నిఖిల్ కోపాల్కర్ ఆధ్వర్యంలో ఈ కేంద్రం సమీప ప్రాంతంలోని ప్రజలకు ఉత్తమ ఆరోగ్య సేవలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రత్యేకించి పరీక్షలు, వంటి సేవలు అందిస్తుంది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైద్యులు, మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.ఈ డైగ్నోస్టిక్ కేంద్రం, శంకర్పల్లి పరిసర ప్రాంతాల్లో ఆరోగ్య సంబంధిత సమస్యలు, శారీరక పరీక్షలు, తదితర సేవల ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది అని నిఖిల్ కోపాల్కర్ తెలిపారు.

# ఖబర్దార్ బిఆర్ఎస్ ద్రోహుల్లారా :నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ .ఆడే గజేందర్.....

## అభివృద్ధి ఏందో చేసి చూపెడతా......

## ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని బోథ్ ఎమ్మెల్యేకు సూచన

## భారీ ర్యాలీతో నేరడిగొండ మండల కేంద్రం లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చించిన ఘటనకు నిరసనగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మను నేరడిగొండ క్యాంప్ కార్యాలయం నుంచి ఊరేగించి అంబేద్కర్ చౌరస్తా దగ్గర దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు చింపడం రౌడీయిజమే నని, గతంలో ఫ్లెక్సీ రాజకీయాలు లేవని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అహంకారంతో తన ఫ్లెక్సీ లే తప్ప ఇతర ఫ్లెక్సీలు ఉండకూడదన్న ఉద్దేశంతో ఫ్లెక్సీలు చింపడం జరిగిందని.ఆధిపత్యం వదిలి అభివృద్ధచేద్దామని ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి చేస్తా ఉంటే ఆ అభివృద్ధిని చూడలేక లిఅరచేతిని అడ్డుపెట్టి సూర్యుని వెలుతురు ఆపలేరని నియోజకవర్గ అభివృద్దే దేయంగా పనిచేస్తామనితెలియజేశాడు అదేవిధంగా నిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ వాళ్ళ కష్టసుఖాల్లో పాల్గొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంల మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు బ్లాక్ అధ్యక్షులు అల్లూరు ప్రాపుల్ చందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, వకిల్ నాయుడు రవి తుడశం శంకర్, పల శంకర్ , కపిల్ దేవ్ ,కుంట శంకర్,ఇషా కొద్దీన్ రాములు ,చంద్రశేఖర్ , ఉషన్న సంజీవ్ , కొమరం కోటేష్ అజీమ్ సుల్తానా కొత్తూరి లక్ష్మణ్ ,ముస్తఫా ,షబీర్, ఆడే రమేష్ ఆర్క రాందాస్ యాదవ రావు యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి మరియు ముఖ్య కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మరియు కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707